ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 17
సంచిక : 106
పేజీలు : 3

ఆదివారం, జనవరి 04, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ఏసీబీకి పట్టుబడ్డ ఫారెస్టు డివిజనల్ మేనేజర్



**టి మీడియా,జనవరి 3,కొత్తగూడెం:** టీ ఎఫ్ డి సి ప్లాంటేషన్ మేనేజర్ (ఫారెస్టు రేంజ్ అధికారి ) తాడి రాజేందర్, డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి కాంట్రాక్టర్ వద్ద నుండి జామయిల్ కట్ చేసిన బిల్లులు చెల్లించేందుకు 32 వేల టన్నులకు 28 లక్ష లు 80 వేలు లంచం డిమాండ్. టన్నుకు 750 ప్రభుత్వం ఇస్తుంది. 150 రూ డిమాండ్ చేశారు. 90 రూ బేరం మాట్లాడుకున్న వైనం.మొదటి యూనిట్ లో 3900 టన్నులు కటింగ్ చేసిన కాంట్రాక్టర్.. ఆ బిల్లులు చేసేందుకు 3 లక్షల 51 వేలు లంచం తీసుకుంటు ఉండగా ఏసీబీ డి ఎస్ పి వై. రమేష్ ఆధ్వర్యంలో లో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# భట్టి ప్రోద్బలంతోనే కేసులు

- సీఎం రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలి
- లేదంటే ఉద్యమం ఉధృతం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- అధికార అహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు తగిన బుద్ధి చెప్తారు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని
- తప్పుల పట్ల తీవ్రమైన భయంతో ఆందోళలో డిప్యూటీ సీఎం : నున్నా నాగేశ్వరరావు

**టి మీడియా,జనవరి 3,మధిర**

రాష్ట్ర డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క ప్రోద్భలంతో మధిర, బోనకల్, చింతకాని మండలాలలో పోలీసులు సీపీఐ(ఎం) కార్యకర్తలపై వాస్తవాలకు విరుద్ధంగా అక్రమ కేసులు బనాయించి, భయభ్రాంతులకు గురి చేయాలని చూడడం సరైనది కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మదిర నియోజకవర్గంలో గత కొంత కాలంగా జరుగుతున్న సీపీఐ(ఎం) నాయకుల హత్యలు, పార్టీ నాయకులు, వారి ఇండ్లపై దాడులు, అక్రమ కేసులు, బెదిరింపులను నిరసిస్తూ పార్టీ డివిజన్ కమిటీ శనివారం మధిర పట్టణంలో నిరసన ర్యాలీకి పిలుపునిచ్చింది. దీంతో నిరసన ప్రదర్శనకు నాయకులు రావొద్దని పోలీసులు శనివారం అర్ధరాత్రి నుంచి అరెస్టులకు పాల్పడింది. అయినప్పటికీ అరెస్టులను ఖండిస్తూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య జరిగి రెండు నెలలు గడుస్తున్నా నిందితులు ఎవరో పోలీసులకు తెలిసినా.. తెలియనట్లు నటిస్తున్నారని అన్నారు. సామినేని కుటుంబ సభ్యులను, సీపీఐ(ఎం) కార్యకర్తలను పోలీసులు వేధించటం ఏమిటని ప్రశ్నించారు. గడిచిన పంచాయతీ ఎన్నికల తరువాత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఆయన భార్య మల్లు నందిని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి సీపీఐ(ఎం) కార్యకర్తలపై దాడులు చేయించడం సరికాదన్నారు. తలలు పగిలి, తీవ్రంగా గాయపడిన సీపీఐ(ఎం) కార్యకర్తలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్తే వారిపైనే హత్యాయత్నం కేసులు మోపి సెంట్రల్ జైలుకు తరలించారన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దర్జాగా గ్రామాలలో తిరుగుతున్నారని, వారికి డిప్యూటీ సీఎం భట్టి అండదండలతో పోలీసులు సాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు తీవ్రమైన విఘాతం



కలుగుతున్నప్పటికీ ప్రభుత్వం చేస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడే నాయకులపై ఇలాంటి కేసులు చరిత్రలో కొత్తేమీ కాదని అన్నారు. ఇలాంటి కేసులకు భయపడి కమ్యూనిస్టులు చేతులు కట్టుకొని కూర్చోరని, వారికి సరైన సమాధానం పోరాటాల ద్వారా చెప్తామని అన్నారు.

నియోజకవర్గంలో పెరుగుతున్న హింసకు, అక్రమ కేసులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేరుతో పోలీసు రాజ్యం నడపాలని ప్రయత్నం చేసిన నాయకులు కాలగర్భంలో కలిసిపోయారని, మల్లు భట్టి విక్రమార్క వెంటనే ఈ అప్రజాస్వామిక పరిపాలనను, వేధింపులను ఆపివేయాలని డిమాండ్ చేశారు.

పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ మధిర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉందని, ప్రజలపై పోలీసులను ఉపయోగించి నిర్బంధాన్ని ప్రయోగించాలని చూస్తే సహించే స్వభావం మధిర ప్రజలకు లేదని గుర్తించాలని అన్నారు. నాటి నైజాం నవాబుల పరిపాలనను వ్యతిరేకిస్తూ సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు మధిర, ఇక్కడి నుండి అనేక గ్రామాలలో సాయుధ పోరాటంలో పాల్గొని అమరులైన యోధుల చరిత్ర ఉన్న భూమి ఇది, అరాచకాలకు, పోలీస్ నిర్బంధాలకు భయపడేవారు మధిరలో లేరని, ప్రజాస్వామ్యాన్ని మాత్రమే ప్రజల స్వీకరిస్తారని అన్నారు. అధికార అహంకారంతో ప్రవర్తిస్తే

మిగతా 3లో

## యూరియా స్టాక్ పట్ల

# రైతులకు ఆందోళన వద్దు..

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టి మీడియా,జనవరి 3,చింతకాని:**ఖమ్మం జిల్లాలో 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, రైతులు ఏలాంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ , చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని, రైతులు అందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 9736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న %జ౹ా% స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ అన్నారు. ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీరా?నికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే



సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, రైతులు అధికారులకు సహకరిస్తూ

మిగతా 3లో



# పోడుకు పట్టాలు ఇవ్వాలి

### 6న భద్రాచలంలో ర్యాలీ,

### -తెలంగాణ రైతు కూలీ సంఘం

**టి మీడియా, జనవరి 3 ,భద్రాద్రి కొత్తగూడెం:** ఏజెన్సీలో ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారులు ఆదివాసుల పోడు భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడాన్ని వెంటనే నిలిపివేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం(ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పాల్వంచ పట్టణంలోని తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) జిల్లా కార్యాలయంలో బండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రసాదన్న పాల్గొని మాట్లాడారు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన పాలకులు ఏరు దాటినంక తెప్ప తగలేసినట్టు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసులను ఇక్కట్లకు గురి చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వాల ద్వంద్వ విధానాలతో

మిగతా 3లో



## బెస్ట్ టీచర్ గా మంజుల

**టీ మీడియా,జనవరి 03, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం బీక్యాతండా గ్రామానికి చెందిన మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైంది. శనివారం భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును మాలోతు మంజుల పొందారు. ఈ సందరరేగా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డును అందుకున్నారు.జిల్లావ్యాప్తంగా12 మంది ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డులకు ఎంపిక కాగా, కామేపల్లి ట్రైబల్ వెలేఫేర్ గురుకులంలో స్కూల్ అసిస్టెంట్ గా (సోషల్ ) విధులు నిర్వహిస్తున్న మాలోతు మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు కు ఎంపిక కావడం పట్ల కామేపల్లి, కారేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## చదువు అవసరాన్ని చాటి చెప్పిన సావిత్రిబాయి పూలే

**టీ మీడియా,జనవరి03, సింగరేణి (కారేపల్లి):** చదువు అవసరాన్ని చాటి చెప్పిన మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి అని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సావిత్రిబాయి పూలే 195 జయంతిని శనివారం కారేపల్లి మండలం మాణిక్యారం లో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ మహిళలకు విద్యా నేర్పి మొదటి బడి పంతులమ్మ సావిత్రిబాయి పూలే అని అన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా విద్య నేర్చుకోవడం వల్ల సమాజ రుగ్మతలు రూపుమాపటానికి ద్రోహదం చేస్తుందన్నారు. సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని మహిళల పై పెరుగుతున్న వేధింపులు హింస అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా డివిజన్ కమిటీ సభ్యురాలు మేకల స్వరూప రాణి, గ్రామ పంచాయతీ మూడవ వార్డు అజ్మీర జ్యోతి, ఐద్వా నాయకురాలు వల్లపు వీరమ్మ. రేపాకుల సుగుణమ్మ, కొండబోయిన రమ్య, అజ్మీర విజయ, చిత్తారు రమాదేవి, గోసుల పుల్లమ్మ, పోతర్ల సునీత, కుర్ర మౌనిక, దొడ్డ ప్రమీల, గుగులోత్ రుక్మ, భవాని, నాగమణి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

**టి మీడియ, జనవరి 3, నెల్లికుదురు:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.నెల్లికుదురు విశ్రాంత భవనంలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఉచిత ఎరువులు,పురుగు మందులు అందిస్తారని చెప్పి అన్యాయం జరిగే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తెచ్చి రైతంగాన్ని దగా చేస్తోందని విమర్శించారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి పెద్ద కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేయడంలేదనిదుయ్య బట్టారు. సమావేశంలో సిపిఎం నాయకులు పెరుమాండ్లబాబుగౌడ్,తోటనరసయ్య,పుల్లయ్య,బిక్షపతి,వెంకన్న యా కాంతం,సత్యనారాయణ పాల్గొన్నారు.



# కొల్లాబెరాకు 24 మంది యస్‌బిఐటి విద్యార్థుల ఎంపిక



**టి మీడియా, జనవరి 3, ఖమ్మం:**
ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్ మరియు డిజిటల్ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబెరా డిజిటల్ తమ కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల క ష? తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో జరిగిన కంపెనీ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విప్లవాత్మక మార్పులు జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో పెరుగుతున్న డిజిటల్ సేవల ద ష్యా రాసున్న రోజులలో మరింత ఆదరణ ఉంటుందని అని క ష? తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అమెజాన్, హెచ్.సి.ఎల్ వంటి కంపెనీలకు క్లయింట్స్ గా కలిగిఉండటమే కాకుండా ఫార్చ్యూన్ 100 కంపెనీలలో 59 శాతం సంస్థలకు డిజిటల్ సేవలు అందించటంలో ఈ కంపెనీ భాగస్వామిగా ఉందని తెలిపారు.
డేటా ఇంజనీరింగ్ మరియు క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి ఆధునిక రంగాలలో డిజిటల్ సొల్యూషన్స్ అందిస్తున్న ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబెరాకు తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఈ సంస్థలో ఎంపికైన విద్యార్థులకు బిగ్ డేటా, క్లౌడ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మొదలగు సాంకేతికతలలో శిక్షణ అందిస్తారని తెలిపారు. తమ విద్యార్థులకు నిరంతరంగా ప్రణాళికా బద్ధంగా అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ద్వారా ఈ సతాలేతాలు సాధించగలిగామని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య వెల్లడించారు. ఈ ఉద్యోగాలకు జరిగిన ప్రాంగణ నియామకాలలో 140 మంది సి.యస్.ఈ., మరియు ఈ.సి.ఈ. విద్యార్థులు పాల్గొనగా 70 మంది విద్యార్థులు రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 24 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర నదుపాలతో పాటు వార్షిక ఆదాయంగా 3 లక్షలు అందుకుంటారని కళాశాల ప్రిన్సిపల్ డా? రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందరరేగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శు భాకాంక్షలు తెలిపారు.
తదనంతరం ఎంపికలు నిర్వహించిన కొల్లాబెరా డిజిటల్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ ద వ్ ను కళాశాల యాజమాన్యం సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ డా? జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా నిల్వలు ఉన్నాయి

## విలేకరుల సమావేశంలో ఏడిఏ బీ. తాతారావు



**టీ మీడియా, జనవరి3, పినపాక ప్రతినిధి** :మండలంలో రబీలో వరి సాగు చేస్తున్న రైతులకు యూరియా నిలువలు ఉన్నాయని ఏడిఏ బి. తాతారావు అన్నారు. శనివారం అశ్వాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడారుమాట్లాడారు. ఈ ఏడాది మండలంలో 3535 ఎకరాలలో వరిసాగు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1535 ఎకరాల్లో రైతులు వరి నాట్లు వేశారని, ఇంకా రెండు వేల ఎకరాలలో వరిసాగు చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రబి సాగుకు 2647 బస్తాల యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మండలం లో ఉన్న రెండు సొసైటీ కార్యాలయాలతో పాటు ప్రైవేటు ఎరువుల దుకాణాలలో కూడా యురియా దొరుకుతుందన్నారు. యూరియా అవసరమైన రైతులు పెస్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకోవాలన్నారు. ఇప్పటికే మెదక్, ఖమ్మం, వరంగల్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ జిల్లాలలో యూరియా బుకింగ్ యాప్ లు వచ్చాయని, త్వరలో భద్రాద్రి జిల్లా కు కూడ అందజేస్తారన్నారు. ప్రతి ఎకరాకు రెండు బస్తాల చొప్పున యూరియా అందజేస్తారన్నారు. ఈ యూరియాను రైతులు ఎకరాకు 20 కేజీల చొప్పున నెలకు రెండు సార్లు చల్లుకుంటే పైరు ఆరోగ్యవంతంగా వస్తుందన్నారు. బుకింగ్ యాప్ అందుబాటులో లేని రైతులు సొసైటీ కేంద్రాలలోని సిబ్బందిని, స్థానిక వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే వారు బుక్ చేస్తారన్నారు. సొసైటీ కార్యాలయాల్లో కానీ, ప్రైవేటు ఎరువుల దుకాణాలలో యూరియాను ఎమ్మార్పీ ధర రూ. 266.50 లకే విక్రయిస్తారని ఆయన తెలిపారు. అనంతరం రైతులకు ఏ డి ఏ చేతుల మీదుగా యూరియా బస్తాలను అందజేశారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఏఓ ఎన్ చటర్జి, ఏ ఈ ఓ డి. రమాదేవి, సీఈఓ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు సున్నం రాంబాబు, కాకా రాములు, రైతులు కిలారు శేషగిరి, కొండ్రు నరసమ్మ, భద్రయ్య సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.



## జూపల్లి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు: ఆర్ఎంపిడబ్ల్యూఏ

**టి మీడియా, జనవరి 3 , అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ కి అశ్వారావుపేట మండల ఆర్ ఎం పి డబ్ల్యు ఏ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ బాబా, పంబి ప్రసాద్ లు శనివారం కలసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా అధ్యక్షులు బాబా త్వరలో ఆర్ఎంపిడబ్ల్యూఏ మండల సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఆ సమావేశానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, వారితో పాటు జూపల్లి నీ కూడా రావాలని ఆహ్వానించారు. జూపల్లికి శాలువ కప్పి, పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన వారి లో వేల్పుల సత్యనారాయణ, తాతారావు, రమేష్, ఊడ ప్రసాద్, హజరత్ అలీ తదితరులు ఉన్నారు.

## యూరియ ఉంది.. ఆందోళన వద్దు.

### స్పెషలాఫీసర్ మరియన్న

**టి మీడియా, జనవరి 3 ,నెల్లికుదురు:**వేసంగి పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవద్దని మండల ప్రత్యేకాధికారి జినుగు మరియన్న అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు మరియన్న నెల్లికుదురు మండలంలో శనివారం యూరియా పంపిణిని పరిశీలించారు.సాగు చేసే ప్రతి రైతుకు ఇబ్బంది జరగకుండా అవసరాలకు సరిపడా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అయితే ఒకేసారి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో అవసరానికి సరిపడా మాత్రమే వినియోగించాలని రైతులను కోరారు.





## వెంకటేశ్వర కళ్యాణానికి చకచకా ఏర్పాట్లు

**టి మీడియ, జనవరి 3 ,నెల్లికుదురు:** మండలంలోని నైనాల గ్రామంలో గుట్టపై వెలసిన చారిత్రక శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం వేట సంక్రాంతి కి జరుపుతారు. ఈ మేరకు స్వామివారి కల్యాణ మండపం వద్ద చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. మండపం పరిసరాల వద్ద దాతల సహకారంతో కంప చెట్లను తొలగించి జెసిబి ట్రాక్టర్లతో మట్టి పోసి చదును చేసే పనులను గ్రామ సర్పంచి యాసం సంధ్యా రమేష్ ఉపసర్పంచి ఉపేందర్ గౌడ్ తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్,బండారి కరుణాకర్,వార్డ్ సభ్యులు ఆకుల యాకయ్య,దాసరి యాకయ్య, ఆకుల అనిల్, ఆకుల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వార్డ్ సభ్యులు ఏర్పుల శృతి సరేష్,సాయిమల్లు,బత్తిని అజయ్,ఆకుల సురేష్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**టీ మీడియా, జనవరి3, ములుగు బ్యూరో :**ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని చక్రి మీ సేవలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మీసేవ నిర్వాహకులు చిట్యాల రోజా, చక్రి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చరిత్రలో అక్షరాలు తెలియని అణగారిన తాడిత పీడత బడుగు బలహీన వర్గాలలో మహిళల్లో అక్షర జ్ఞానాన్ని అందించిన మహోన్నత యోధురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.స్త్రీ జాతి హక్కుల కోసం సంఘసంస్కర్తగా అంటరానితన నిర్మూలన కోసం సమ సమాజ స్థాపన కోసం సేవకురాలుగా సమాజ ప్రేమికురాలుగా పోరాటి నారీగా ఉద్యమ వనితగా కుల నిర్మూలన కోసం వ్యతిరేకంగా ఈ దేశ పీడిత ప్రజల కోసం పిల్లల్ని సైతం కనకుండా సమాజం కోసం అహర్నిశలు శ్రమించి తన ప్రాణాలను అర్పించిన మహోన్నతరాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.నేటి ఆధునిక భారతదేశంలో స్త్రీలు అన్ని రంగాల్లో దూసుకుపోవడానికి ముఖ్య కారణం పూలే దంపతులు అన్నారు.ఈ కార్యక్రమంలో సోనీ, శ్రీరామ్, మద్దుకూరి నెహ్రూ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## బట్టి ప్రోద్భలంతోనే

ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

మల్లు భట్టి విక్రమార్క, పోలీసుల నిరంకుశ వైఖరి మారకుంటే రానున్న కాలంలో భట్టి క్యాంప్ ఆఫీస్‌తో పాటు పోలీస్ స్టేషన్‌ను ముట్టడికి కూడా ప్రజలు సిద్ధమవుతారని హెచ్చరించారు. సీపీఐ(ఎం) అభివృద్ధిని చూసి ఓర్వలేక భట్టి విక్రమార్క హత్యలు ద్వారానో, పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని అధికారాన్ని నిలబెట్టుకోవాలని చూడడం మూర్ఖత్వం అవుతుందని అన్నారు. అక్రమంగా బనాయించిన కేసుల నుండి సీపీఐ(ఎం) కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి పద్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మధిర మండల కార్యదర్శి మందా సైదులు పాల్గొన్నారు.

## పోడుకు పట్టాలు..

ఫారెస్ట్ అధికారులు దఫాలుగా పోడు భూములను స్వాధీనం చేసుకుంటుంటే ఆదివాసులు తమ జీవనాధారమైన భూమిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములకు పట్టాలివ్వాలని కోరుతూ ఈనెల 6వ తారీఖున భద్రాచలంలో ర్యాలీ, ఐటీడీఏ పీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ పోడు సాగుదారులకు, ప్రజాస్వామిక వాదులకు తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపు నిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం (ఏఐకేఎంకేఎస్) రాష్ట్ర నాయకులు మోర రవి, జిల్లా నాయకులు సూరేపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారికి 'మనోజ్' ధైర్యం

**-మృతుడి కుటుంబానికి...**

### రోగులకు ఆర్థిక భరోసా

**టి మీడియా,జనవరి 3,ఖమ్మం :** కష్టాల్లో ఉన్నామన్న పిలుపు విన్నా.. కన్నీరు పెడుతున్న దీన గాథ కంటపడ్డా.. 'మేమున్నాం' అంటూ ఆపన్నహస్తం అందిస్తోంది 'మీ శ్రేయోభిలాషి బృందం'. బండి మనోజ్ కుమార్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సాగుతున్న ఈ సేవా ప్రస్థానం పలువురి జీవితాల్లో వెలుగులు నింపుతోంది. శనివారం ఖమ్మం 60వ డివిజన్ లోని రామన్నపేట, రామన్న పేట కాలని పరిసర ప్రాంతాల్లో పలువురు బాధితులకు వారు ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.

మేమున్నామని రామన్నపేట కాలనీకి చెందిన బానోతు శ్రీను గత గురువారం అకస్మాత్తుగా మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. విషయం తెలుసుకున్న బృందం శనివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించింది. బండి మనోజ్ కుమార్ తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందించి ఆ కుటుంబానికి భరోసానిచ్చారు.

**ఆస్పత్రిలో పరామర్శ.. వైద్యానికి తోడ్పాటు**

ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వీరభద్రం కుమారుడు నవీన్‌ను మనోజ్ కుమార్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు పరామర్శించారు. మెరుగైన వైద్యం పొందేందుకు తక్షణ ఖర్చుల నిమిత్తం రూ. 5,000 నగదును అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రుంజా అశోక్‌ను పరామర్శించి రూ. 5,000 సాయంతో పాటు దుప్పటిని అందించారు.

### వృద్ధులకు వెచ్చని ఆసరా

చలికి వణుకుతున్న వృద్ధులను చూసి చలించిన మనోజ్ కుమార్ రామన్నపేటలోని వయోవృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే అనారోగ్యంతో సతమతమవుతున్న షేక్ హిమామ్ సాబ్ కు నెలకు సరిపడా మందులు గరిడేపల్లి



వెంకటేశ్వర్లుతో కలిసి సమకూర్చడంతో పాటు రూ. 2,000 నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.





## సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు

**టీ మీడియా,జనవరి3 ,ముదిగొండ :**ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సలీమా ఖాసీం కార్యదర్శి సురేష్ సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రి భాయ్ సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలు అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సమాజ సేవకులు మహమ్మద్ ఖాసీం బాబు తదితరులు పాల్గొన్నారు.




## గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ

## ఆధ్వర్యంలో చీరలు, దుప్పట్లు పంపిణీ

**టీ మీడియా, జనవరి3, ములుగు బ్యూరో:** ములుగు జిల్లా ,వెంకటాపురం మండల కేంద్రంలోని, గ్రేస్ సర్వీస్ సొసైటీ వారు వెంకటాపురం మండల కోఆర్డినేటర్ జి ప్రేమ్ రాజు ఆధ్వర్యంలో రాక్ చర్చ నందు నిరుపేదలైన వితంతులకు రెండు వందల మందికి మందికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం వెంకటాపురం బీసీ మర్రిగూడెం సర్పంచ్ ఎస్ రాజేశ్వరి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జి ఎస్ ఎస్ వారు చేయుచున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాస్టర్స్ కాల ప్రసాద్ , సత్యానందం, నతానియల్ ,నెహెమ్యా, క పానిది, పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి

**టీ మీడియా,జనవరి3,చింతూరు:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం మరియు మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె రత్న మాణిక్యం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలే కాకుండా ఆమె గొప్ప సంఘసంస్కర్త మరియు కవయిత్రి అని, 1848లో పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. కుల, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి మహిళల, అట్టడుగు వర్గాల విద్య, సామాజిక హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శేఖర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే, పిత స్వామ్యం, బాల్యవివాహాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్ అప్పనమ్మ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి కులాంతర వివాహాలను ప్రోత్సహించారని, మహిళల కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగు విభాగాధిపతి కె లక్ష్మీ ప్రసన్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళల కోసం, అనాథల కోసం శరణాలయాలు, ఆశ్రమాలు ఏర్పాటు చేశారని మహిళా సేవా మండల్ స్థాపించి లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో, జి హారతి, నాగమోహన్ రావు, కె శైలజ, జి సాయికుమార్, బి శ్రీనివాసరావు, ఎన్ ఆనంద్, కె కీర్తి, ఆర్ కిరణ్మయి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా స్టాక్ పట్ల

వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒక రైతు అతని సాగు విస్తీరా?నికి అవసరమైనయూరియా తప్పకుండా ఇస్తామని దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి. పుల్లయ్య, జిల్లా సహకార శాఖ అధికారి గంగాధర్, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్ చంద్ర, చింతకాని తహసీల్దారు బాజ్జీ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.